''మాట్లాడాలా? వర్షాకాలంలో ఆకుపచ్చని గ మొలుచును. నీరు ఎత్తు నుండి పల్లం కు ప్రవహించును. ఇది ఆర్డినరీ ఎ ప్పు ఎక్కడ చెయ్యి ఎత్తితే అక్కడ ఆపబడును'' అంది రజని కోపంగా!

''నా డబ్బుతో లిమ్కా తాగి, ఐస్‌క్రీమ్ ఎ గించి ఇటువంటి జీవిత సత్యాలు చెప్తావా? అహో నా జన్మ ధన్యమయింది వా! హు'' అంటూ జుట్టు పీక్కున్నాడు కాంబాబు.

''ఇంకోసారి 'సెల్'తో వస్తే ఇంతకన్నా చె ా మాట్లాడతాను'' అని వార్నింగ్ ఇచ్చింది రజని.

సెల్ ఖర్చు పెరుగుతోందని సన్యాసిరావు తిడు న్నాడు. ఇంకా ఒక కోరిక మిగిలిపోయింది కాంబాబుకి! అదేమిటంటే 'సుజుకి' నడుపుతూ సెల్ మాట్లాడాలని! ఆరోజు కోసం చూస్తున్నాడు.

ఫ్రెండ్ జగదీష్ 'సుజుకి' తీసుకొని, సెల్‌ని ఎ కి, భుజానికి మధ్యన ఇరికించి కె.పి.హెచ్.బి. మెయిన్‌రోడ్ మీద పోతున్నాడు వేగంగా! అతనికి ఫోన్ వచ్చింది రాజమండ్రి రాంబాబు అని చిన్ననా స్నేహితుడు. ఈమధ్యే యు.ఎస్. నుండి తిరిగి వచ్చాడట! అతను మా డుతుంటే ఒళ్ళు తెలియ లేదు కాంబాబుకి!

''అలాగే నేను వచ్చేస్తా! యు.ఎస్.కి! డాలర్లే డాలర్లు'' అంటూ అరిచి ఎదురుగా వస్తున్న కారుని గుద్దేశాడు కాంబాబు.

★ ★ ★

హాస్పిటల్‌లో రెండు కాళ్ళకి కట్లు కట్టించుకొని దిగులుగా ఉన్నాడు కాంబాబు. ''మళ్ళీ సెల్ జోలికి పోయావా మళ్ళీ నీ కాళ్ళు నేనే విరిచేస్తా'' అన్నాడు సన్యాసిరావు.

కాంబాబు మాట్లాడలేదు. పార్టీ తీసుకున్న మిత్రులెవ్వరూ పలకరించడానికి రాలేదు.

రజని వచ్చింది. కాంబాబుని చూడడానికి కొత్త బాయ్ ఫ్రెండ్‌తో!

'సెల్లో ఎంత పనిచేసావ్!' అంటూ మూలిగాడు కాంబాబు.

'గర్ల్‌ఫ్రెండ్ పోయిందీ! కాలువిరిగిందీ..' అంటూ గొణుక్కున్నాడు. ప్రస్తుతం రాంబాబు కాలు బాగుపడ్డాక పబ్లిక్ టెలిఫోన్ దగ్గర రూపాయి పావలా ఇచ్చి అవసరమయిన ఫోనులు మాత్రమే చేస్తున్నాడు.-

**ఎం. వీరేశ్వరరావు (హైదరాబాద్)**

# హస్తవాసి

రత్తాలు మెల్లగా వచ్చి మాధ పక్కన కిందగా కూర్చుని కాళ్ త్తుతూ ''అమ్మా, నీ హస్తవా చాలా మంచిది! కిందటి ఏడు చీర ముందుగాల నీవే ఇచ్చావుగద! ఆ తరవాత వరసగా అందరమ్మల తలో పాత చీర ఐదిళ్లవాళ్ళూ నేన గక మునుపే ఇచ్చేసారు. అంద కనీ... అందుకనీ... '' అంటూ నసుగుతూంటే-

''ఆఁ అందుకనీ..'' మాధవి కాస్త గట్టి అంది.

''అందుకనీ, ఈ ఏడాది కూడా ను ముందుగా ఓ పాత చీర యిచ్చి పుణ్యం కట్టుకో! హస్తవాసి చాలా మంచిది. కాదనకు, లేదనకు అమ్మా నీ కళ్లమొక్కుతా..''

మాధవి మురిసిపోయింది మనసులోనే, హస్తవాసి అంత మంచిదా అనుకుంటూ! ఇంకే లేచి వెళ్ళి ఓ మంచి చీర పట్టుకొచ్చి యిచ్చిం చీరే కాదు, ఓ రెండు జాకెట్లూ తెచ్చిచ్చిం రత్తాలు ఆనందంగా వెళ్ళిపోయింది. కాళ్ళు మొ మరీ!!

★★★

సుధ రమ్మంటే మాధవి తీరుబడి చేసుకు రెండు రోజుల తర్వాత పక్కింటికి వెళ్ళిం లోపల ఏదో మాటలు వినబడుతూంటే ట్నే ఆగిపోయింది. ''అమ్మా నీ హస్తవాసి చాలా మంచిది. కిందటి ఏడు నీవు తొలిగా చీరిస్తేనే మరో ఐదిళ్ళ వాళ్ళింటి దగ్గర నుంచి నేనడగకున్నా నాకు తలో పాత చీర ఆటోమేటిక్‌గా వచ్చేసింది.

అసలు విషయం అర్థం కాని సుధ, నవ్వుతూ తనని పొగిడినందుకు మాధవి కుళ్ళిపోతోందా అనుకుంటూ గర్వంగా ''కలిగిన వాళ్ళం మనమివ్వక, వాళ్ళకి ఎవరిస్తారు చెప్పు?'' అంది.



అందుకే ఈ ఏడూ నీవే తొలిగా పాత చీర యిచ్చి పుణ్యం కట్టుకో!'' అంటూ సేమ్ గొంతు సేమ్ డైలాగులు వినిపించేసరికి మాధవి ఆశ్చర్యపోయి చటుక్కున లోపలికి వచ్చింది.

ఈలోగానే ఓ మంచిచీరా ఓ బ్లౌజు ఓ పాత లంగా తెచ్చి ఇచ్చేసింది సుధ, రత్తాలుకి. మాధవి లోపలికి రాగానే రత్తాలుని గుర్రుగా చూసింది. రత్తాలుకి సీన్ అర్థమయిపోయి-

''క్షమించండమ్మా...ఏదో పేదవాళ్ళం! నాలుగు కబుర్లు చెప్పుకుని, ఏ ఎండకాగొడుగు పట్టుకుని, బతికేస్తుంటాం. మీలా చదువుకున్నోళ్ళం కాదుకదా'' అంది భయపడుతూనే.

'హస్తవాసికర్థం పాపం సుధకేం తెలుసు' మాధవి మనసులోనే అనుకుంది నోరుమెదపక.

రత్తాలు, 'ఇకపై ఈ అమ్మ దగ్గర ఈ ట్రిక్ పనికిరాదు. పై ఏటికి మరోటి ఆలోచించాలి' అనుకుంటూ వెళ్ళిపోయింది.

'హస్తవాసులు, బోణీబేరాలు' అని కథ చెప్పి ఎవరిపొగడ్తలూ ఎవరూ నమ్మకూడదు' అని మనసులోనే నిశ్చయించుకుంది మాధవి. రత్తాలు నోటిలో మట్టికొట్టడం యిష్టం లేక సుధకి అసలు విషయం చెప్పలేదు.

**-జి. రామలక్ష్మి (హైదరాబాద్)**